పారిశుధ్య కార్మికులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న కలెక్టర్

కార్మికులు బీమా చేయించుకోవాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 27 : జిల్లాలోని పారిశుధ్య కార్మికులందరూ జీవన జ్యోతి, సురక్ష యోజన బీమా పాలసీలు చేయించుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి మున్సిపాలిటీలో పనిచేస్తున్న 162మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి బీమా చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులందరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని బీమా పాలసీ సౌకర్యాన్ని చేసుకోవాలని సూచించారు. సంవత్సరానికి కేవలం రూ.350 కట్టడంతో కార్మికునికి బీమా భరోసా కల్పించినట్లు అవుతుందన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే కార్మికుడి కుటుంబం బీమా లబ్ధి పొందవచ్చు అని తెలిపారు. అదేవిధంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య విషయమై వ్యక్తిగత పుస్తకం అందజేస్తామని తద్వారా కార్మికుడికి ఎప్పుడు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా సులువుగా వైద్యం చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేశ్ , కమిషనర్ పూర్ణచందర్, వైస్ చైర్మన్ కృష్ణ, కౌన్సిలర్లు, పారిశుధ్య కార్మికులు, లీడ్ బ్యాంక్ సిబ్బంది, వైద్యులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలందించాలి

పాన్‌గల్, సెప్టెంబర్ 27: ప్రభుత్వ దవాఖానలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలందించాలని కలెక్టర్ ఆదర్శసురభి అన్నారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా దవాఖానలో గర్భిణుల ఈడీడీ రిజిస్టర్లు, త్రైమాసిక ఏఎన్‌సీ చెకప్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అదేవిధంగా బండపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలు పెంచాల్సిన అవసరం ఉందని ఎంఈవో శ్రీనివాసులును ఆదేశించారు. అనంతరం డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సంబధింత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారా? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం అక్టోబర్2 వరకు నిర్వహించాలని, కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ప్రతి మల్టీ పర్పస్ వర్కర్లకు వైద్య పరీక్షలు, బీమా పాలసీలు చేయించి బ్యాంక్ అకౌంట్‌కు అనుసంధానం చేయించాలని, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఉమాదేవి, ఎంపీడీవో గోవిందరావు, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, శుభాష్‌నాయుడు, మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాలపై ప్రచారం చేయాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేస్తున్న అదనపు కలెక్టర్

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 27 : జిల్లాలోని పర్యాటక ప్రాంతాల గురించి ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పర్యాటక శాఖ అధికారి ఆధ్వర్యంలో కేజీబీవీ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో శ్రీరంగాపురం, పామాపురం ఆలయాలు , చంద్రఘడ్ , పాన్‌గల్, ఖిల్లాఘణపురం కోటలు ఉన్నాయని అప్పుడప్పుడు వాటిని సందర్శించి ఆహ్లాదం, ఆనందాన్ని పొందవచ్చన్నారు. సోషల్ మీడియా ద్వారా స్నేహితులకు చెప్పడంతో ప్రాంతం ప్రాచుర్యం పొందుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో పారిశుధ్యంపై ప్రతిఒక్కరూ దృష్టి పెట్టాలని, ప్రాంతం పరిశుభ్రంగా ఉన్నప్పుడు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అంతకుముందు పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలైన వారికి ప్రశంసాపత్రంతో పాటు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్‌కుమార్, పర్యాటక శాఖ అధికారి డీపీఆర్‌వో సీతారాం, కేజీబీవీ ఎస్‌వో లోహిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వయోవృద్ధులకు జిల్లా యంత్రాంగం అండ

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 27 : వయోవృద్ధులకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ నుంచి బాలుర జూనియర్ కళాశాల వరకు వయోవృద్ధుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ గంధం నాగరాజు, పోలీస్ డిపార్ట్‌మెంట్, సీనియర్ సిటిజన్ సంఘం సభ్యులు వీణాచారి, సూర్యనారాయణ, వీరయ్య, అరుంధతి, అధికారులు, జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులు ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 27: కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కోసం తెలంగాణలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి కలెక్టర్, జిల్లా అధికారులు, పద్మశాలీ సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ నిస్వార్థంగా పోరాటం చేసి ఉద్యమం కోసం తన సొంత ఇంటిని కార్యకర్తలకు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేశ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, బీసీ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్, కోళ్ల వెంకటేశ్, దేవన్ననాయుడు, సతీశ్‌యాదవ్, వెంకట్రాములు, శ్రీనివాసులు, సత్యనారాయణ, రాములు, బాలస్వామి పాల్గొన్నారు.

వనపర్తిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాపూజీకి నివాళులర్పిస్తున్న నాయకులు

జేఏసీ ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజారాంప్రకాశ్, గిరిరాజాచారి, నాయకంటి నర్సింహాశర్మ, బాలెమియా, యోసేపు, పరమేశ్వరాచారి, మాధవాచారి, సత్యంచారి, రమేశ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి స్వగృహంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, విజయ్‌కుమార్, అశోక్, పరంజ్యోతి, నాగన్న, కంచె రవి, గులాంఖాదర్, జాత్రు, నీలస్వామి, వాహీద్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, గౌస్, మహేశ్వర్‌రెడ్డి, శ్రీను, యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దమందడి మండలంలోని ఉద్యాన కళాశాలలో బాపూజీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉద్యాన కళాశాలలో..

పెద్దమందడి, సెప్టెంబర్ 27 : మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాలలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను కళాశాల అసోసియేట్ ఇన్‌చార్జి డీన్ డాక్టర్ పూర్ణిమా మిశ్రా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల ఆవరణలో ఉన్న ఆయన విగ్రహం, చిత్రపటానికి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ షహనాజ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ విద్య, డాక్టర్ గౌతమి, నవ్యశ్వేత, బేబిరాణి, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

బాపూజీ ఆశయాలను కొనసాగించాలి

ఆత్మకూరు, సెప్టెంబర్ 27: తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యావేత్తలు, రాజకీయ ప్రముఖులు, అధికారులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో బాపూజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోపాల్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ గోపాల్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు షకీల్ అహ్మద్, చక్రపాణిరెడ్డి, శ్రీనివాసులు, గిరిధర్, రామకృష్ణ, లత, శ్రీరామేశ్వరి, సునీత, రవికుమార్, బాలరాజు, రాఘవేందర్, అంజలన్న పాల్గొన్నారు.

వనపర్తి కలెక్టరేట్‌లో బాపూజీకి నివాళులర్పిస్తున్న కలెక్టర్, అధికారులు

కొత్తకోట మండలంలో..

కొత్తకోట,సెప్టెంబర్ 27 : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, మేనేజర్ రవీందర్, కోఆప్షన్ సభ్యురాలు సుజాత పాల్గొన్నారు.

కొండాలక్ష్మణ్ బాపూజీ అందరికీ ఆదర్శం

- కలెక్టర్ సంతోష్

గద్వాల,సెప్టెంబర్27: ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కుల కోసం జీవితాంతం కృషి చేశారని ఆయన చూపించిన మార్గం ఇప్పటికీ అందరికీ స్ఫూర్తిదాయకమని కలెక్టర్ సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి సాయుధపోరాటం నుంచి రాజకీయ పోరాటం వరకు తన త్యాగస్ఫూర్తిని చాటారని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అధికారులు వీరభద్రప్ప, రమేశ్‌బాబు, కాంతమ్మ, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

గద్వాల పట్టణంలో..

గద్వాలటౌన్, సెప్టెంబర్ 27: జిల్లా కేంద్రం సమీపంలోని నదిఅగ్రహారం వద్ద ఉన్న పీజీ సెంటర్‌లో శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు, గోపీనాథ్‌రాథోడ్, మహేందర్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

అయిజ : కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ దేవన్న

నిఖార్సైన నాయకుడు..

గట్టు, సెప్టెంబర్ 27 : నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన నిఖార్సైన ప్రజా నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తాసీల్దార్ సరితారాణి అన్నారు. తాసీల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గట్టులో చేనేత సంఘం పర్సన్ ఇన్‌చార్జి దోమ వీరన్న ఆధ్వర్యంలో బాపూజీ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కరుణాకర్, ఆర్ఐ రాజు, మండల పరిషత్ సూపరింటెండెంట్ రఘునందన్, జూనియర్ అసిస్టెంట్ రవీందర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

గద్వాల అర్బన్, సెప్టెంబర్ 27 : తొలి, మలిదశ రాష్ట్ర సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక భూమిక పోషించినట్లు ఎస్పీ తోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సాయుధ దళ డీఎస్పీ నరేందర్‌రావు, ఆర్ఐ వెంకటేశ్, ఆరిఫ్, ఎస్సై రజిత, అధికారులు ఉన్నారు.

అయిజ పట్టణంలో..

అయిజ, సెప్టెంబర్ 27 : తెలంగాణ జాతి గర్వించే గొప్పనేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని పలువురు నాయకులు అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురష్కరించుకుని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ దేవన్న, మహాత్మా జ్యోతిరావు పూలే (నర్సింహకాలనీ చౌరస్తా)లో అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గద్వాల పీజీ సెంటర్‌లో బాపూజీ చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

గద్వాల కలెక్టరేట్‌లో కొండాలక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్

ఇటిక్యాల మండలంలో..

ఇటిక్యాల, సెప్టెంబర్ 27 : నిజాం నిరంకుశ వ్యతిరేక, తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన కొండాలక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించడానికి ప్రతిఒక్కరూ పాటుపడాలని తాసీల్దార్ నరేందర్ పేర్కొన్నారు. తాసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించారు.

రాజోళి మండలంలో..

రాజోళి, సెప్టెంబర్ 27: మండల కేంద్రంలో రాజోళి గాంధీ చౌక్, అంబేద్కర్ విగ్రహం ఎదుట కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించారు. వేడుకలను కేవీపీ నాయకులు, గ్రామపెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఎర్రవల్లి మండలంలో..

ఎర్రవల్లి చౌరస్తా, సెప్టెంబర్ 27 : మండలంలోని వివిధ గ్రామాల్లో కొండా లక్ష్మణ్ జయంతి నిర్వహించారు. ఎర్రవల్లిలోని పదోపటాలంలో అదనపు కమాండెంట్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ చౌహాన్, ఆర్ఐలు రాజారావు, గోపాల్, ఆర్పీ సింగ్, వెంకటేశ్వర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి

గద్వాల రూరల్, సెప్టెంబర్ 27 : విద్యార్థుల చదువుతో పాటు వారి ఆరోగ్యం, పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు అన్నారు. మండలంలోని పుటాన్‌పల్లి స్టేజీ సమీపంలో ట్రైబల్ రెసిడెన్సియల్ పాఠశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని చదువుకోవాలన్నారు. పాఠశాల సిబ్బంది పాఠశాల శుభ్రతపై ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జోనల్ స్థాయి అండర్-14 బాలుర క్రికెట్ క్రీడాకారుల ఎంపిక

గద్వాల రూరల్, సెప్టెంబర్ 27: జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో శుక్రవారం 68వ ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి అండర్-14 బాలుర క్రికెట్ పోటీలు నిర్వహించారు. నాగర్ కర్నూల్, నారాయణపేట, వనపర్తి, గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి బీఎస్ ఆనంద్ పాల్గొని క్రీడాపోటీలను ప్రారంభించారు. ఆయా జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారుల్లో 25మందిని ఎంపిక చేస్తారని, వీరికి వచ్చే నెల 3, 4వ తేదీల్లో క్యాంప్ నిర్వహిస్తారని తప్పక హాజరుకావలన్నారు. కార్యక్రమంలో ఎజీఎఫ్ కార్యదర్శి జితేందర్, జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య, కార్యదర్శి భరత్ కుమార్, బీసన్న తదితరులు పాల్గొన్నారు.

అమరచింత తాసీల్దార్‌గా రవికుమార్

అమరచింత, సెప్టెంబర్ 27: అమరచింత తాసీల్దార్‌గా శుక్రవారం రవికుమార్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తాసీల్దార్‌గా పనిచేస్తున్న రమేశ్‌రెడ్డి రెండురోజుల కిందట వనపర్తికి బదిలీ కాగా, నాగర్‌కర్నూల్ జిలా కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో డీటీగా పనిచేస్తున్న రవికుమార్ పదోన్నతిపై అమరచింతకు వచ్చారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

మదనాపురం, సెప్టెంబర్ 27 : మండలంలోని దుప్పల్లి జెడ్పీహెచ్ఎస్‌విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన మహేందర్ (మదనాపురం జెడ్పీహెచ్ఎస్ గణిత ఉపాధ్యాయుడు) రూ. 10వేల సొంత ఖర్చులతో 30జతల క్రీడా దుస్తులను విద్యార్థులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా దుప్పల్లి పాఠశాల ఉపాధ్యాయులు మహేందర్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీనారాయణ గుప్తా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తప్పెట్లమొర్సులో అధికారుల పర్యటన

గట్టు, సెప్టెంబర్ 27 : బడి బయట పిల్లల కోసం మండల ప్రత్యేకాధికారి ప్రియాంక ఆధ్వర్యంలో అధికారులు మండలంలోని తప్పెట్లమొర్సులో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా పత్తి పొలాల్లో కలియతిరిగారు. ఈ సందర్భంగా బడీడు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నయ్య, ఎంఈవో నల్లారెడ్డి, హెచ్ఎం అగస్టీన్, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భార్య అదృశ్యంపై భర్త ఫిర్యాదు

గోపాల్‌పేట, సెప్టెంబర్ 27 : భార్య అదృశ్యంపై భర్త పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై హరిప్రసాద్ కథనం మేరకు.. మండలంలోని తాడిపర్తి గ్రామానికి చెందిన నాగశేషు భార్య అంజలి జనవరి 5వ తేదీన భర్తతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆమె ఆచూకీ కోసం వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో ఆమె భర్త నాగశేషు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇష్టమైన రంగాన్ని లక్ష్యంగా ఎంచుకోవాలి

వీపనగండ్ల, సెప్టెంబర్ 27 : విద్యార్థి దశ నుంచే ఇష్టమైన రంగాన్ని లక్ష్యంగా ఎంచుకొని అవరోధాలను అధిగమించి భవిష్యత్‌లో అత్యుత్తమంగా ఎదగాలని రైతు బంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎస్‌జీఎఫ్ మండల స్థాయి ఆటల పోటీలను ఎంఈవో నర్సింహతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ఆటల ప్రతిభను ప్రోత్సహించేందుకు రత్నగిరి ఫౌండేషన్ జూపల్లి అరుణ్, ఎత్తం కృష్ణయ్య ఆర్థిక సాయం అందజేశారు. దీంతో ఉపాధ్యాయులు ఎత్తం కృష్ణయ్యను సన్మానించారు.

పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

కొత్తకోట,సెప్టెంబర్ 27 : పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, కేపీఎస్‌ను శుక్రవారం డీఈవో గోవిం దరాజులు తనిఖీ చేశారు. పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులపై ఒత్తిడి, భారం పెంచకుండా ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కావాల్సిన అన్ని వసతులను కల్పించిందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎం నిర్మలాదేవి, కేపీఎస్ చైర్మన్ రాజావర్ధన్‌రెడ్డి, రఘురాంజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతివిద్యార్థిపై శ్రద్ధ వహించాలి

ఎర్రవల్లి చౌరస్తా, సెప్టెంబర్ 27 : ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు తెలిపారు. శుక్రవారం ఎర్రవల్లి కేజీబీవీ పాఠశాలను పరిశీలించారు. రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల హాజరుశాతం పెంచాలని సూచించారు.

దాడులు చేస్తే సహించేది లేదు

- ప్రైవేట్ పాఠశాలలు బంద్

గద్వాలటౌన్, సెప్టెంబర్ 27 : ప్రతి ఘటనకు ఉపాధ్యాయులు, సిబ్బందిని బాధ్యులు చేసి దాడి చేస్తే సహించేది లేదని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం, డ్రైవర్ అసోసియేషన్ హెచ్చరించింది. అక్షర పాఠశాల ఉపాధ్యాయుడు, డ్రైవర్‌పై చేసిన దాడిని నిరసిస్తూ శుక్రవారం ప్రైవేట్ పాఠశాలలు బంద్‌ను పాటించాయి. బంద్‌లో భాగంగా ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, డ్రైవర్లు పట్టణ ప్రధానదారుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలకు చేరుకుని కలెక్టర్, ఎస్పీకి వినతిపత్రాన్ని అందజేశారు. అక్షర పాఠశాల విద్యార్థి మృతిపై ఉపాధ్యాయులు, డ్రైవర్‌కు ఎలాంటి సంబంధం లేకున్నా దాడికి పాల్పడడం హేయమైన చర్యఅని ఫోరం అధ్యక్షుడు వీరా అన్నారు. ఏదైన సంఘటన జరిగినప్పుడు పూర్తి వివరాలు, సమాచారాన్ని తెలుసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. విద్యార్థులపై ఏ ఉపాధ్యాయుడు , సిబ్బందికాని నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న విషయాన్ని గుర్తించాలని కోరారు. విద్యార్థులపై శ్రద్ధలు తీసుకుంటున్న దాడులు చేస్తూ మానసికంగా కృంగ తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, డ్రైవర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి కృషిచేద్దాం

అలంపూర్, సెప్టెంబర్ 27 : అలంపూర్ పట్టణంలోని మున్సిపాలిటీ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ మనోరమ ఆధ్వర్యంలో జరిగింది. పెండింగ్‌లో ఉన్న రోడ్లను పూర్తిచేసేందుకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సహకారం తీసుకుందామని అన్నారు. డ్రైనేజీ, తాగునీరు, వీధిలైట్ల సమస్యలేకుండా చూడాలని సిబ్బందికి సూచనలు చేశారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

అయిజ, సెప్టెంబర్ 27 : కామ్రేడ్ భగత్ సింగ్ జయంతిని అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే సర్కిల్ (నర్సింహకాలనీ చౌరస్తా)లో భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తోటల పెంపకంతో అధిక ఆదాయం రాబట్టాలి

వీపనగండ్ల, సెప్టెంబర్ 27: తోటల పెంపకంతో ఆదాయం రాబట్టేవిధంగా యజమాన్య పద్ధతులను పాటించాలని ఉద్యాన అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ నర్సయ్య అన్నా రు. మండలకేంద్రంలోని రైతు వేదిక భవనంలో తోటల పెం పకంపై శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదసులో ఆయన మాట్లాడారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 57వేల ఎకరాల్లో మామిడి తోటలను సాగు చేయడం జ రుగుతుందన్నారు. అన్నదాతలు పంట దశను బట్టి యాజమాన్య పద్ధతులను పాటించి అధిక దిగుబడితో లాభాలు పొందాలని సూచించారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యాన అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ నర్సయ్య

మట్టి తరలింపు అడ్డగింత

- పులికల్ గట్టు గుల్లవుతుందని స్థానికుల ఆందోళన
- ఏపీకి తరలించకుండా అడ్డుకుంటామని హెచ్చరిక

అయిజ, సెప్టెంబర్ 27 : మండలంలోని పులికల్ గట్టు మట్టి తరలింపును స్థానికులు అడ్డుకున్నారు. తెలంగాణ సరిహద్దులోని తుంగభద్ర నది సమీపంలోని పులికల్ గ్రామ శివారులో ఉన్న గట్టు మట్టిని కొందరు కాంట్రాక్టర్లు జేసీబీలతో మట్టిని తవ్వి ట్రాక్టర్ల సాయంతో తరలిస్తున్నారు. ఏపీలోని నందవరం, ఎమ్మిగనూర్ తదితర ప్రాంతాలకు కొంత కాలంగా వందలాది ట్రాక్టర్లలో మట్టిని రవాణా చేస్తున్నారు. అనుమానం వచ్చిన గ్రామస్తులు శుక్రవారం గట్టు వద్దకు చేరుకొని మట్టిని తీస్తున్న వారితో 'మీకు ప్రభుత్వ అనుమతి ఉన్నదా'..? అని ప్రశ్నించారు. అక్కడున్న జేసీబీ, ట్రాక్టర్ల డ్రైవర్లతో ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో మట్టి తరలింపును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కాగా అధికారుల అండదండలు ఉండడం వల్లే మన రాష్ట్రం నుంచి ఏపీకి మట్టి గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారని ఆందోళనకు దిగారు. ఇక్కడి మట్టిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర ప్రాంతాలకు తరలించేందుకు వీలు లేదని హెచ్చరించారు. వెంటనే జేసీబీలు, ట్రాక్టర్లను ఇక్కడి నుంచి తరలించాలని, లేకుంటే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. మట్టిని తీసుకెళ్తున్నా.. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మట్టి తరలింపును అడ్డుకొని గట్టును కాపాడుతామని వారన్నారు. కాగా మట్టి తరలింపు విషయమై తాసీల్దార్ జ్యోతిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా.. అందుబాటులోకి రాలేదు.


పులికల్ సమీపంలో గట్టు వద్ద మట్టి తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

మున్సిపల్ కార్మికులకు స్వచ్ఛతా పురస్కారాలు

ఆత్మకూరు, సెప్టెంబర్ 27 : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులకు స్వచ్ఛతా పురస్కారాలను అందజేశారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మున్సిపల్ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు చేస్తున్న సేవలను మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్ కొనియాడారు. అనంతరం వివిధ పాఠశాలల్లో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై నిర్వహించిన వ్యాసరచన, వాల్ పేయింటింగ్ పోటీల్లో గెలుపొందిన శ్రీవాణి ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛత పురస్కార పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి కౌన్సిలర్ రామకృష్ణ, కోఆప్షన్ సభ్యు డు కిషన్‌చంద్, కమిషనర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికుడిని సన్మానిస్తున్న చైర్‌పర్సన్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE
★కల్వకుర్తిలో 150 గజాల ఇండిపెండెంట్ హౌస్ అమ్మకానికి సిద్ధంగా ఉన్నది. 40 అడుగుల రోడ్ మరియు 700 మీటర్ల నుండి MBNR X రోడ్. రేటు: 50 లక్షలు. సెల్ నెం.: 9010333505.
NT-335168

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

BUSINESS OFFER
★పెట్టుబడి పెట్టండి.. ప్రతిరోజూ సాయంత్రం లాభాలు పొందండి... వ్యాపారం చేయాలనుకునే వారికి అవకాశం. ఆఫీస్: ఎల్.బి.నగర్, హైదరాబాద్. 8897651635.
NT-338767

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777748